RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

మంగళవారం 29 ఏప్రిల్ 2025

quicktodaynews.com



## ప్రభుత్వ విధానాలు ఎండగట్టేలా ప్రజల్లోకి

### పార్టీ ప్రతినిధులకు సజ్జల సూచన




**అమరావతి, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**

పార్టీ ఆలోచనలు, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు దీటుగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులతో సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన కార్యదర్శులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పూడి శ్రీహరి పాల్గొన్నారు. విరీడియా ద్వారా ప్రజలను భ్రమల్లో పెట్టి బలమైన అత్యంత శక్తిమంతమైన దురాలోచన చేయగలిగే ప్రత్యర్థిని ఎదుర్కొంటున్నామని సజ్జల తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే స్మార్ట్‌ఫోన్ సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లొచ్చని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అవగాహన అవసరమని, చంద్రబాబు ఏమి చేసినా చారిత్రక అవసరం అన్నట్లు-విరీడియాతో ప్రచారం చేస్తున్నారని, ఎక్కువగా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు పెట్టు-కుని ఫేక్ ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. వక్ఫ్ బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. అనేక స్కాములు చేస్తూ ఆధారాలు ఉన్నా వాటిని బయటకు రానీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులు వచ్చినా రాకపోయినా అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు. అపోహలు, అనుమానాలతో వైసిపికి దూరమైన వారిని దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా తీర్పుతో గెలిచిన వారిని పార్టీ ఫిరాయించేలా చేసి పదవులు దక్కించుకుంటే వాటికి విలువ ఉంటు-ందా? అని ప్రశ్నించారు. కుప్పంలో బలం లేకపోయినా టిడిపి గెలిచిందంటే అంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు. దౌర్జన్యాలు, దాడులతో వైసిపి నాయకులను బెదిరిస్తున్నారన్నారు.

## ఎన్‌డీఏ రాజ్యసభ అభ్యర్థిగా పాకా

### ఖరారు చేసిన బిజెపి అధిష్టానం

**అమరావతి, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**



ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడిరది. మందకృష్ణ పేరు ఖరారు అవుతుందన్న ఊహాగానాలకు తెరదించారు. ఎన్డీయే అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారాయణను అధిష్ఠానం ప్రకటించింది. ఆయన ప్రస్తుతం ఏపీ భాజపా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. మరో రెండేళ్ల పదవీ కాలం ఉన్న నేపథ్యంలో ఉపఎన్నికకు ఎన్నికల సంఘం ఇటీ-వల నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ గడువు ముగియనున్న నేపథ్యంలో.. భాజపా ఏపీ కోర్ కమిటీ- సమావేశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి యూరప్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. పాకా వెంకట సత్యనారాయణవైపు మొగ్గు చూపిన పార్టీ అధిష్ఠానం ..ఆయన్ని అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

### జీవీఎంసీ మేయర్‌గా పీలా ఏకగ్రీవం

## ఎన్నికను బహిష్కరించిన వైసిపి

**విశాఖపట్టణం, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**



గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్‌గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.. నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీ-డీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా ఎ÷%-%లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీ-డీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫార్మ్ ను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి. 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్??? సిటీ- పై పట్టు- సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీ-డీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హై-టె-న్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఊగి సలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పోరేటర్ లక్ష్విరీ ప్రియాంక ఓటు-తో కూటమి గ-÷%-%టటె-క్కింది. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్ గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ- మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డీప్యూటీ- మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్ఠానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకున్నారు.

### భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

# నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 గొప్ప వేదిక

**సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం**

**చారిత్రాత్మకమైన గొప్ప చట్టం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం**

**భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొర్రూర్ ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్)**

చారిత్రాత్మకం,సులభతర పారదర్శకంమైనది, నూతన భూభారతి చట్టం 2025, సామాన్యులకు బడుగు,బలహీన వర్గాల రైతులు,ప్రజలందరికీ న్యాయమైన సత్వర సేవలు,భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 2025, అవగాహన రెవెన్యూ సదస్సు సోమవారం పెద్ద వంగర,తొర్రూరు మండలాల రైతు వేదికలలో,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కే.వీర బ్రహ్మాచారి,రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి,ఆర్డీఓ గణేష్ పిపిటి, చదివి రైతులకు, ప్రజలకు, హాజరైన వారందరికీ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం- 2025,పై అవహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు అందుతాయని,ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు, ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించింది.గ్రామ,మండల,డివిజనల్ స్థాయి, జిల్లాస్థాయి లలో దరఖాస్తులను పరిశీలించి ఎవరి పరిధిలో ఉంటే వారే పరిష్కరించడానికి కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అందుకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్ల ను నియమించుకోవడం జరుగుతుందని అన్నారు, ఎవరికి కేటాయించిన సమయాలలో వారు పక్కాగా సమస్య పరిష్కరించాలన్నారు.విప్లవాత్మకమైన ఈ పథకం ద్వారా సామాన్య రైతు ప్రతి ఒక్కరు న్యాయమైన ఉచిత సేవలను త్వరితగతిన పొందుతారని సూచించారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు, అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ... గత ధరణి కాలంలో న్యాయమైన చిన్న చిన్న వారసత్వ,హద్దుల పంచాయితీలు,పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారము రెవెన్యూ అధికారులకు లేకుండా ఉండేదని, గ్రామస్థాయిలో ఎవరు రెవెన్యూ రికార్డులు నిర్వహణ సిబ్బంది లేకపోవడం సమస్యలు అనేకం అలాగే మిగిలిపోయాయి అని గుర్తుకు చేశారు. ప్రస్తుత రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారి, సర్వేయర్లు నియమించడం ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉంటుందని, సరిహద్దులు,భూ వివరాలు, మ్యాపు వివరాలు తదితర రికార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతు యొక్క సమయం పరిష్కార సమయాలను నూతన చట్టంలో సెక్షన్ల వారీగా పూర్తిగా వివరించడం జరిగిందని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూభారతి చట్టం ద్వారా అందరికీ వేగవంతమైన న్యాయమైన సేవలు అందుతాయన్నారు. గత ధరణి, ప్రస్తుత భూభారతి చట్టం వ్యత్యాసాలపై రైతులకు సవివరంగా ఆయన వివరించారు, అనంతరం తొర్రూర్ ఆర్డిఓ గణేష్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని, సామాన్య ప్రజలకు క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు,100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు






చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.
గ్రామాలలో సర్వే చేసి,హద్దులు, నక్ష సిద్ధం జరుగుతుందన్నారు, గత ధరణి వ్యవస్థ నిర్లక్ష్యం వలన అనేక మంది రైతులు ఇబ్బందుల పాలు అయ్యారని, ప్రస్తుత చట్టం ద్వారా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని మే జూన్ నెలలో పూర్తిస్థాయిలో భూభారతి చట్టం అమలులోకి రానుందని తెలిపారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారని గుర్తుకు చేశారు, తన వద్దకు వచ్చే సమస్యలు 80% భూ సమస్యలు మాత్రమే ఉండేవని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం మంత్రివర్గం తీసుకున్న గొప్ప చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని అన్ని సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుందని అన్నారు, ఈ భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో ఏడి ఎస్-ఎల్ఆర్ ఏ.నరసింహ మూర్తి,స్థానిక తహసిల్దార్లు మహేందర్,శ్రీనివాస్ ఎంపిడిఓలు వేణుమాధవ్, పూర్ణచందర్ రెడ్డి,ఎడిఏ విజయ్ చంద్ర,తొర్రూర్ ఎస్సై జి.ఉపేందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,మేకల కుమార్,నలుగూరి రామలింగం, ప్రవీణ్ కాందాడి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ సేవలు అభినందనీయం

**ఉప్పల్ లో 3వ బ్రాంచిని ప్రారంభించిన మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 28 (క్విక్ టుడే న్యూస్):**

ప్రజారోగ్య రంగంలో ముందంజలో ఉన్న ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయమని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ 3వ బ్రాంచిని సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఏడు సంవత్సరాలుగా అత్యాధునిక వైద్య సేవలు అందించి రోగుల విశ్వాసాన్ని చూరగొంటూ నూతన అధ్యాయాన్ని సృష్టిస్తోందన్నారు. ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుంచి అత్యాధునిక వైద్య సేవల ద్వారా రోగుల మన్ననలు పొందుతోందని అన్నారు. రోబోటిక్ సర్జరీల రంగంలో మార్గదర్శకంగా నిలిచి రాష్ట్ర ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తోందని అభినందించారు. హైదరాబాదులో టాప్ హాస్పిటల్స్ లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని ఇప్పటివరకు 10కి పైగా ప్రతిష్టాత్మక అవార్డులు గెలుచుకుందని అన్నారు. దాదాపు 7,500 కు పైగా శస్త్ర చికిత్సలు చేసి దక్షిణ భారతదేశంలోని సర్జరీలో విషయంలో అత్యంత గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. అత్యాధునిక రోబోటేక్ టెక్నాలజీ ఉపయోగించి సర్జరీలు, ఫాస్ట్ సర్జరీలు తక్కువ తక్కువ ఖర్చులతో సురక్షితమైన చికిత్సలు చేసి రోగుల విశ్వాసం పొందినట్లు గుర్తు చేశారు. ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డయాగ్నస్టిక్స్ సదుపాయాలు అందించడం అభినందనీయం అన్నారు. ఇప్పటికే చంపాపేట, తుక్కుగూడ లలో తమ సేవలు అందిస్తున్న ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ఇక ఉప్పల్ ప్రజలకు చేరువ కావడం అదృష్టం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచీలను ఏర్పాటు చేసి రోగుల పట్ల విశ్వాసాన్ని పొందాలని ఆశీర్వదించారు. ఈ




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, బోడుప్పల్, పీర్జాదిగూడ మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, జక్క వెంకట్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు బండి సతీష్ గౌడ్, కౌడె పోచయ్య తదితరులు పాల్గొన్నారు.